
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 7
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / అక్టోబర్ 22 / 2022
https://vijayamdaily.com





- ఖమ్మం నగర అభివృద్ధి పనులపై మంత్రి పువ్వాడ సమీక్షా
- పనులు దక్కించుకుని పని చేయని వారిపై కఠినంగా ఉండండి..
- ఖమ్మం నగరాన్ని సుందరీకరించాం.. ఇక మిగిలి ఉన్న పనులపై దృష్టి పెట్టండి..
- కొత్తవి, పాతవి అన్నీ డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని ఆదేశం..

## పెండింగ్ పనులు
# పూర్తి చేయండి...

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 21(విజయన్యూస్):** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన పనులన్ని పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అదేశించారు. గోళ్లపాడు ఆధునీకరణ, ఛానల్ పై చేపట్టిన సుందరీకరణ పనులు, పబ్లిక్ టాయిలెట్స్, వైకుంఠ ధామాలు, వెజ్ & నాన్ వెజ్ మార్కెట్‌లు తదితర పనులపై మున్సిపల్ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సుడా, ఎల్ఆర్ఎస్, ఎంజీఎఫ్ ఫండ్స్ ద్వారా కొనసాగుతున్న పాత పనులు, ఇటీవలే శంకుస్థాపన చేసిన కొత్త పనులన్నిటిపై మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేయాలని, కొనసాగుతున్న అన్ని పనులపై ప్రతి వారం సమీక్ష చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను అదేశించారు. ఖమ్మం

- మిగతా 2లో



- అందరు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- రూ.1.35కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు..

## ఖమ్మం నగరాభివృద్ధే
# లక్ష్యంగా పనిచేస్తున్నా

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):** ఖమ్మం నగరంలో పలు డివిజన్ లలో రూ.1.60 కోట్లతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ కాషయ్య

- మిగతా 2లో

# అడవుల నరికివేతకు పాల్పడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి

- జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, అక్టోబర్ 21, (విజయం న్యూస్):** అడవులు నరికి వేతకు పాల్పడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు నరికిన చెట్లకు వెల నిర్ణయించి రికవరీ చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. పోడు సమస్య పరిష్కారానికి ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ముమ్మరంగా సర్వే ప్రక్రియ జరుగుతున్నదని, మరో పక్క నూతనంగా అడవులు నరికివేత చర్యలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై చట్ట పరంగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నూతనంగా అడవులు నరికివేతకు పాల్పడే వ్యక్తులకు

- మిగతా 2లో

## మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ
# అధ్యక్షునిగా పీర్నాకి నవీన్

**మణుగూరు అక్టోబర్ 21, (విజయం న్యూస్):** శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పీరినాకి నవీన్ ను నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. . మండల అధ్యక్షుడిగా నియమితుడైన నవీన్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో బాధ్యత అప్పచెప్పిన ఎమ్మెల్యే పోదేం వీరయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు పాటిస్తూ మణుగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పరుస్తూ పినపాక నియోజకవర్గం కన్వీనర్ టి పి సి సి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ పనిచేస్తానని నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నియోజకవర్గ కన్వీనర్ చంద్ర సంతోష్

- మిగతా 2లో



## పోలీస్ అమరవీరుల త్యాగం
# మరువలేనిది..



- వారి త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం: మంత్రి పువ్వాడ
- జిల్లాలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం(పోలీస్ ఫ్లాగ్ డే)

**(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్):** దేశం కోసం, దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) పురష్కరించుకుని పోలీసు కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆధ్వర్యంలో

- మిగతా 2లో

## ఏకలవ్య మోడల్ స్కూల్‌ను పరిశీలించిన
# డాక్టర్ నావెల్ జిత్

- ప్రభుత్వం బడిలో చదుకున్నోళ్ళమేనని చెప్పిన నావెల్
- నాడు సౌకర్యాలు ఉండేవి కావు
- వసతిగృహాల్లో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయి
- ఇందులో చదువుకునే చిన్నారులందరు అదృష్టవంతులే

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్):** తనికెళ్ళలోని ఏకలవ్య మోడల్ స్కూల్ సింగరేణిని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి డా. నావల్ జిత్ కపూర్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులతో సమావేశమై మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కారణంగానే తాను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నానన్నారు. ఏకలవ్య స్కూల్‌లో అన్ని సదుపాయాలు,

- మిగతా 2లో





# పెండింగ్ పనులను పూర్తి చేయండి...

(మొదటి పేజీ తరువాయి)
నగరానికి ఇప్పటికే అద్భుతంగా సుందరికరించామని, ఇప్పుడు మిగిలి ఉన్న అభివృద్ధి, కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పేదలు, ప్రజల నివాస ప్రాంతాల్లో అవసరమైన చోట వీడీఎఫ్ రోడ్స్‌ను వేసేందుకు పరిశీలించాలన్నారు. రూ.20 లక్షలకు మించకుండా కిలోమీటర్ అంచనాలకు కాకుండా స్క్వేర్ మీటర్‌ల ప్రాతిపదికన వీడీఎఫ్ రోడ్స్‌ను వేసేందుకు ఆయా ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఇప్పటికీ ఖమ్మం నగరంలో 9.6 కిలోమీటర్ల రోడ్స్, 40 కిలోమీటర్ల మేర సీసీ డ్రైన్స్ మంజూరు చేసుకున్నామని అన్నారు. మొత్తం 60 డివిజన్ల పరిధిలో 31 డివిజన్ లలో డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశామని, మిగిలిన 29 డివిజన్లలో కూడా వెంటనే శంకుస్థాపనలకు తగు ఏర్పాట్లు చేయాలని, మొత్తం పనులన్ని పూర్తి స్థాయిలో ముగించాలన్నారు. తక్కువ ఖర్చుతో అయ్యే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. వాల్ ప్రాజెక్ట్స్, డివైడర్స్, హై బీమ్ లైట్స్, గ్రీనరీ తదితర పనులపై దృష్టి సారించాలన్నారు. నగర పరిధిలో దక్కించుకున్న అన్ని పనులన్ని రానున్న డిసెంబర్ 31వ తేదీ లోగా పూర్తి స్థాయిలో పనులన్నీ పూర్తి చేయాలని మంత్రి అదేశించారు. ఆయా పనులకు ఇంఛార్జిలుగా ఉన్న డీఈ లు ఆయా పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆయా అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. ఖమ్మం నగర పరిధిలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్స్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాల్సిందేనని లేని పక్షంలో బ్లాక్ లిస్ట్ లో పెట్టాల్సివస్తుందని హెచ్చరించారు. ఖమ్మంలో నిర్మితమవుతున్న ఆరు పార్కులు, రెండు వైకుంఠ ధామాలు, వీడీఎస్ స్ కాలనీ, ఖానాపురం వెజ్ & నాన్ వెజ్ మార్కెట్‌లు కేటీఆర్ చేతుల మీదగా ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

పెరిగిన డివిజన్లు, పెరిగిన పార్కులు, పారిశుధ్య పరిధి పెరిగిన క్రమేణా సిబ్బందిని పెంచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. మధిరలో నవంబర్ చివరి వారంలో మంత్రి కెటిఆర్ గారు వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభిస్తారని, అప్పుడే ఖమ్మంలో కూడా పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

ఖమ్మం నగరంలోని కొన్ని చోట్ల ఇంకా గృహాల నుండి వెలువడే చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్నారని, గృహ యజమానులు ఇంట్లో ఉత్పన్నమయ్యే చెత్తను విధిగా మున్సిపల్ ఆటో వారికే అందివ్వాలని సూచించారు. నగరంలో పందులు, కుక్కలు, కోతుల బెడద విపరీతంగా ఉందని ప్రజల నుండి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మేయర్ పునుకొల్లు నీరజ గారు, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఏంఈ కృష్ణ లాల్, డీఈలు రంగారావు, స్వరూప రాణి, ధరణి, శ్రీనివాస్, ఏఈ నవ్య జ్యోతి ఉన్నారు.

# ఖమ్మం నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)
కాలనీలో రూ.25 లక్షలు, 40వ డివిజన్ జమ్మిబండ రోడ్ నందు రూ.45 లక్షలు, 42వ డివిజన్ నిజాంపేటలో రూ.45 లక్షలు, 43వ డివిజన్ నెహ్రూ నగర్‌లో రూ.45 లక్షలు మొత్తం రూ.1.60 కోట్లతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు కమర్తపు మురళి, దాదే అమృతమ్మా సతీష్, పాకాలపాటి విజయ శేషగిరి రావు, బీజీ క్లైమెంట్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈ లు స్వరూప రాణి, నవ్య జ్యోతి, రంగారావు, సిబ్బంది, డివిజన్ నాయకులు ఉన్నారు.



## మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పీర్నాకి నవీన్

(మొదటి పేజీ తరువాయి)
కుమార్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాద కేశవరెడ్డి, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొర్సా ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం

# మరవలేనిది





(మొదటి పేజీ తరువాయి)
శుక్రవారం ఖమ్మం పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో సాయుధ బలగాలు స్మృతి పరేడ్ కార్యక్రమం నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. దేశవ్యాప్తంగా 2021 సెప్టెంబర్ నుంచి 2022 ఆగష్టు వరకు ఉగ్రవాదులు, తీవ్రవాదుల చర్యలలో అమరులైన 264 మంది పోలీసుల పేర్లను ప్రాంతాలను అడిషనల్ డీసీపీ శభరిష్ ఒక్కోటిగా చదువుతూ.. వారికి ఖమ్మం జిల్లా పోలీసుల తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది, అమరు వీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘట్టించారు. అమరుల స్మృత్యర్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు..గార్డ్ అఫ్ హానర్ పెరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ రవి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా హజరైన రాష్ట్ర మంత్రి పువ్వాడ మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు, అంతర్గత భద్రత కోసం పోలీసులు రాత్రి పగలు అనే తేడా లేకుండా కుటుంబాలకు, పండుగలకు దూరంగా వుంటూ..కఠిన పరిస్థితులలో కూడా అహర్నిశలు కష్టపడి నిశ్వర్ధంగా తమ సేవలు అందిస్తూ శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీవ్రవాదం తుది ముట్టడించేందుకు ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల తీవ్రవాదన్ని నిర్మూలించి ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నామని అన్నారు. అయినప్పటికీ సరిహద్దు రాష్ట్రాలలో తీవ్రవాద ప్రభావం వున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందన్నారు. పోలీసు కమిషనర్ విష్ణు.ఎస్ వారియర్ మాట్లాడుతూ....1959 అక్టోబర్ 21 నాడు చైనా దురాక్రమణ దారులను ఎదుర్కొంటూ కేంద్ర రిజర్వు పోలీసు దళాలకు చెందిన పది మంది జవాన్లు లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారని అప్పటి నుండి ప్రతి ఏటా అక్టోబర్ 21న అమర జవాన్ల స్మారక దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగల కమల్ రాజ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్,ఆడిషనల్ డీసీపీ శభరిష్, ఆడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్ , ఏసీపీ లు రామోజీ రమేష్ , అంజనేయులు,రహేమాన్, ప్రసన్న కుమార్, భస్వారెడ్డి, వెంకటస్వామి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, జానీమియా, ఏవో అక్తరూనీసాబేగం, కార్పొరేటర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్‌ను పరిశీలించిన

# డాక్టర్ నావెల్ జిత్

(మొదటి పేజీ తరువాయి)
ఫాకల్టీ ఉన్నట్లు, ఇందులో చదువుతున్న వారందరూ అదృష్టవంతులున్నారు. వచ్చే విద్యా సంవత్సరం సింగరేణిలో కొత్త స్వంత భవనంలోకి స్కూల్ ను మార్చుతారని, అక్కడ డిజిటల్ తరగతులు, న్యూట్రీషన్ గార్డెన్ అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటు ఉండన్నారు. త్వరలోనే ఉపాధ్యాయుల క్వార్టర్లు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు దేశ భవిత అని, వారిని



ఉన్నతంగా తీర్చిదిద్దాలని అన్నారు. తల్లిదండ్రులు, గ్రామం, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. పోషకాలతో ఆహారం అందించాలని, అమ్మాయిల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.సి. గౌతమ్ మాట్లాడుతూ, ఏకలవ్య మోడల్ స్కూల్ లో అడ్మిషన్లు దొరకడం అదృష్టమని, చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఉన్నత లక్ష్యం తో చదవాలని, ఉన్నతంగా ఎదగాలని అన్నారు. మంచి ఫ్యాకల్టీ ఉందని, సీనియర్ విద్యార్థులు బాధ్యతగా చదివి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఇష్టంగా చదివి జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని అన్నారు.

ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ మాట్లాడుతూ, సీబీఎస్ఇ మాధ్యమంలో విద్యా బోధన చేస్తున్నట్లు, అడ్మిషన్లు ఓపెన్ కాంపిటీషన్ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు. బాగా చదివి ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు పొందాలని ఆయన అన్నారు. అనంతరం అధికారులతో స్వంత భవన నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయినట్లు, భవనం నిర్మాణం పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ప్రాంతీయ కోఆర్డినేటర్ డేవిడ్ రాజు, జిల్లా గిరిజన అధికారి కృష్ణా నాయక్, ప్రిన్సిపాల్ సత్యానంద్, తనికెళ్ల గ్రామ సర్పంచ్ చల్లా మోహన్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడవుల నరికివేతకు పాల్పడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి

(మొదటి పేజీ తరువాయి)
గతంలో జారీ చేసిన పొడుపట్టాలు కూడా రద్దు చేస్తామని చెప్పారు. పోడు వ్యవసాయం పేరుతో అడవులు ధ్వంసం చేస్తున్నారని, ఇట్టి చర్యలను ప్రభుత్వపరంగా చాలా సీరియస్‌గా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అటవీ భూములు ఆక్రమించుటకు ప్రయత్నించినా, ప్లాంటేషన్స్ ధ్వంసం చేసిన వారికి కఠిన చర్యలు తప్పవని చెప్పారు. అడవులు నరికివేతకు పాల్పడే వ్యక్తులను ఏ మాత్రం ఉపేక్షించమని ఆయన స్పష్టం చేశారు. పోడు దరఖాస్తులు స్వీకరణ ఆధారంగానే సర్వే ప్రక్రియ జరుగుతున్నదని, కొంతమంది అత్యాసకు పోయి నూతనంగా అడవులు నరికివేతకు పాల్పడుతున్నారని చెప్పారు.

నూతనంగా అడవుల ద్వంసానికి పాల్పడొద్దని పలు మార్లు విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ జిల్లాలో అక్కడక్కడ అడవులు నరికివేత జరుగుతున్నదని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు నరికిన చెట్లుకు ధర నిర్ణయించి వారి నుండి రికవరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.



విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

విజయం
vijayam_daily
vijayam_telugu
vijayam_news
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
Visit on web site :
www. vijayamdaily.com
ఖమ్మం శనివారం
అక్టోబర్ / 22 / 2022


# ఎన్‌జిటి ఆదేశాలతో క్రషర్ మిల్లులపై
# జాయింట్ కమిటీ విచారణ

**ఏన్కూరు, అక్టోబర్ 21(విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామంలోని క్రషర్ మిల్లులపై వచ్చిన ఫిర్యాదులపై జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్జీటీ) ఆదేశాలతో జాయింట్




కమిటీ శుక్రవారం విచారణ చేసింది. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ నావెల్ కపూర్, రాష్ట్ర అధికారి కృపాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్, ఇతర అధికారులతో కూడిన జాయింట్ కమిటీ గార్లఒడ్డులోని క్రషర్ మిల్లుల ప్రాంతాన్ని పరిశీలించింది. గార్లఒడ్డు గ్రామానికి చెందిన అభిలాష్ అనే వ్యక్తి జాతీయ హరిత ట్రిబ్యునల్ కు క్రషర్ మిల్లులపై ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ కమిటీ విచారణ చేసింది. క్రషర్ మిల్లుల నిర్వహకులను, చుట్టుపక్కల రైతులను, గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. సర్వే నంబర్, పట్టా భూమి, మిల్లుల నిర్వహకులు, మైనింగ్ నిబంధనలు, లీజు సమయం, చెల్లించే విధానం తదితర వాటి గురించి విచారణ చేసి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విపి గౌతమ్ విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో విచారణ చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని, విచారణ నివేదికను జాతీయ హరిత ట్రిబ్యునల్ కు అందజేయడం జరుగుతుందని, వారు దీనిపై తగిన నిర్ణయాన్ని తదుపరి వెల్లడిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎఫ్డీఓ మంజుల, ఆర్డీఓ సూర్యనారాయణ, సర్పంచ్ భూక్య క్రాంతి బాలాజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, తాసిల్దార్ ఖాసిం, ఎండిఓ అశోక్, ఎఫ్ ఆర్ వో అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు జోహార్లు...

● సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**మణుగూరు అక్టోబర్ 21(విజయం న్యూస్):** అక్టోబర్ 21 కరకగూడెం మండల పోలీస్ స్టేషన్ నందు ప్రజాస్వామ్య రక్షణే పరమావధిగా,



సమాజ శ్రేయస్సే ఊపిరిగా,ప్రజల కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన లిపోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలి సందర్భంగా స్థూపం వద్ద పూలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాటాడుతూ, శాంతి భద్రత పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ఆసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు. అదేవిధంగా పోలీస్ అమరవీరులను స్మరించుకోవడానికి మండల కేంద్రంలో స్థూపాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.



## మనఊరు-మనబడి పనులు త్వరితగిన పూర్తి చేయాలి: డీఈవో

**ఏన్కూరు, అక్టోబర్ 21(విజయం న్యూస్):** మనఊరు-మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను త్వరితగిన పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య కోరారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని గార్లఒడ్డు, ఏనుకూరు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలల్లో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. చదవడం, రాయడం విద్యార్థులకు తప్పనిసరిగా రావాలన్నారు. మండలంలో మనఊరు-మనబడి కార్యక్రమం కింద 16 పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా, నాణ్యతాయుతంగా పనులు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, ఏఈ విజయ్ కుమార్, సిఆర్పి కృష్ణ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోండి

**అశ్వాపురం, అక్టోబర్ 21,(విజయం న్యూస్):** ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ లో 399 రూపాయలలో ప్రమాద భీమా ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుంటే పది లక్షల రూపాయల ప్రమాద బీమా పొందవచ్చునని పోస్టల్ ఇన్స్పెక్టర్ సురేందర్ అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో శుక్రవారం టాటా ఏఐజి యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ప్రజలకు విష పురుగులు కరెంట్ షాక్, అగ్ని ప్రమాదాలు, యాక్సిడెంట్లు, కాళ్లు చేతులు పోగొట్టుకోవడం, గాయాల పాలై ఆస్పటల్ పాలవటం లాంటి సంఘటన జరిగిన సందర్భంలో వారి కుటుంబానికి ఆసరాగా పది లక్షల ప్రభుత్వ బీమా లభిస్తుంది అని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన విద్యార్థులు, యువకులు 65 సంవత్సరాలు ఉన్న వృద్ధులు ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్ వారిని సంప్రదించి ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాలని కోరారు. అనంతరం ఐదు సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత ఉపసర్పంచ్ పాయం కామరాజు, సొసైటీ డైరెక్టర్ కోరం నరసింహారావు, కోరం రామారావు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది సుధీర్, బాబ్జి, ఆనంద్, నవీన్ రెడ్డి, జీనత్, ఇందుమతి, సాయికుమార్, వెంకట్రావు గ్రామస్తుల పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం, అక్టోబర్ 21, (విజయం న్యూస్):** మండలంలోని అమ్మగారిపల్లి గ్రామపంచాయతీ అణుశక్తి నగర్ గ్రామం లో వడ్లకొండ సాయిబు మృతి చెందాడు అనే విషయాన్ని తెలుసుకొని శుక్రవారం వారి స్వగృహమునకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, భౌతిక దేహానికి నివాళులర్పించిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గం ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోధ రామకృష్ణారెడ్డి, చిలక వెంకట రామయ్య, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మండల మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె నాయుమ్ ,ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి వళ్ళేపొగు రాము ,మండల యువజన విభాగం ప్రచారా కార్యదర్శి జూపెల్లి కిరణ్, మడిపల్లి రమేష్, ప్రశాంత్, మంద రాంబాబు, రావులపల్లి నరసింహారావు, భాస్కర్, సంసోన్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, అణుశక్తి నగర గ్రామస్తులు పాల్గొన్నారు.






# ప్రజల భద్రతకు భరోసా కోసమే కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం: టౌన్ ఏసీపీ

**(ఖమ్మం-విజయం న్యూస్):** ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ...వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖమ్మం టౌన్ ఏఎస్పీ అంజనేయులు అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు ఖమ్మం టౌన్



డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకలబండ బజార్‌లో తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువ పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో 49 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... కమ్యూనిటీ కనెక్ట్ ద్వారా నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అందులో భాగంగా స్ధానిక ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా నేరస్థుల కదలికలను కట్టడి చేయడానికి ఇలాంటి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలపై



నిరతరం నిఘా ఉంటుందన్నారు.స్ధానిక ప్రాంతాలలో ప్రజల స్వచ్ఛందంగా భాగస్వామ్యమై ముఖ్యమైన కూడలిల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అక్రమ సంపాదనకు అలవాటు పడి మోసాలకు పాల్పడుతున్న మాయగాళ్ల మాటలు నమ్మి మోస పోవద్దని అన్నారు.

ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా వుండాలని, మీ బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్, ఈమెయిల్స్ కు స్పందించవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలో అయిన డయల్ 100 కు లేదా స్ధానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐలు శ్రీధర్, చిట్టిబాబు ,సర్వయ్య,రామకృష్ణ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం ధ్వంసం అమానుషం

- **జాతిని అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలి**
- **పల్లె ప్రకృతి వనాలు అసాంఘిక అడ్డాలు**

**అశ్వారావుపేట అక్టోబర్ 21( విజయం న్యూస్):** పల్లే ప్రకృతి వనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని విమర్శించారు టిపిసిసి మెంబర్ మరియు ములకలపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి. పల్లే ప్రకృతి వనంలో గాంధీ విగ్రహం పగలకొట్టిన సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ములకలపల్లి మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనంలో ఏర్పాటు చేసినటువంటి మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసి తలను వేరు చేసిన దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. యావత్ భారత జాతికి అవమానం జరిగిందన్నారు ఆహ్లాదానికి, ఆనందానికి అడ్డాలుగా ఉండవలిసిన ఈ వనాలు నేడు కొన్ని చోట్ల మొక్కలు లేక మరికొన్ని చోట్ల సరైనా నిర్వహణ లేక ఉన్నాయన్నారు. పలువురు, మద్యం సేవించడం తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, పంచాయతీలు పట్టించుకోవట లేదని విమర్శించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అమె డిమాండ్ చేసారు. ఇలా జరగటం మన



దేశానికే అవమానం. ఇలాంటి దుస్థితిని మరి ఎక్కడ జరగకుండా చూడాలని పోలీసు వ్యవస్థను కోరారు. ఈ కార్యక్రమంలో తాండ్ర ప్రభాకర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పాలకుర్తి రత్న భూషణం, పుష్పాల హనుమంతు మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు, పొదు మూరి గోపాల్ మండల వర్తక సంఘ అధ్యక్షుడు, అంజి ఉపసర్పంచ్, బుక్కమల వేణు, పద్దం బుజ్జి, చిలకపాటి చంద్రరావు, బండారు పోచాలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

- **పాల్వాయి స్రవంతి గెలుపు కోసం ప్రచారం**

**అశ్వారావుపేట అక్టోబర్ 21( విజయం న్యూస్):** మునుగోడు ఎన్నికలలో అశ్వారావుపేట సత్తా చాటే పనిలోపడ్డారు అశ్వారావుపేట నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా.మునుగోడు ఎన్నికకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచారం. నువ్వా నేనా అన్నట్టుగా మారింది. విజయ దరహాసంతో తిరిగి నియోజకవర్గాలలో కాలు పెట్టాలనే ఆలోచన



తో ఎవరికి వారు ప్రచారం లో స్పీడ్ పెంచారు. , చిన్నా, పెద్ద తేడా లేకుండా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరినీ అలింగనం చేసుకుంటున్నారు హెూటల్ మొదలు, మాంసం దుకాణాల వరకు ఏదీ విడవకుండా ప్రతి షాపు, ప్రతి ఇల్లు తడుతూ మరీ గుర్తు చూపించి ఓటు అడుగుతున్నారు .కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నడికుడి గ్రామాల్లో శుక్రవారం. విస్తృత ప్రచారం నిర్వహించారు. అశ్వారావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు.దంజూ నాయక్. పేటేటి నరసింహారావు . ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బూసి పాండు రంగా. బానోత్ భీముడు .సాబీర్ హుస్సేన్ బండారు మహేష్ . అన్నపురెడ్డిపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ ముద్రగడ వెంకటేశ్వరరావు మరియు దమ్మపేట .ములకలపల్లి. చంద్రుగొండ .అన్నపరెడ్డిపల్లి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. మంగళగిరి కృష్ణ తదితరులు చావో రేవో అన్నట్లుగా వాళ్లకు కేటాయించిన ఏరియాల్లో విస్తృతంగా తిరిగారు. పీసీసీ అధికార ప్రతినిధి, అక్కడే మకాం వేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం అనుచరులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ విధంగా నువ్వా నేనా అన్నట్లు గా సాగుతున్న మూడు ప్రధాన పార్టీ నేతల ప్రచారంను నియోజకవర్గంలోని ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.



# గుడిపూడి పెద్ద రామయ్యని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు అక్టోబర్ 21( విజయం న్యూస):** శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని కూనవరం గ్రామానికి చెందిన స్థానిక ఎంపీటీసీ %ఉ% ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు తండ్రి పెద్దరామయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు లోని ఒక ప్రైవేట్ హాస్పటల్లో ఆపరేషన్ చేపించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు మణుగూరు ఎంపీపీ కారం విజయ కుమారి, జడ్పిటిసి పోశం నరసింహారావు, కుర్రి నాగేశ్వరావు, ముత్యం బాబు, జావిద్ భాషా, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ఆఫ్ ఎక్సేలెన్సీ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- **నిర్మాణం పనులు పురోగతిని పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం,అక్టోబరు, 21(విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా..రఘునాథపాలెం మండల కేంద్రంలో చేపడుతున్న స్కూల్ ఆఫ్ ఎక్సేలెన్సీ భవనాల నిర్మాణ పనులు పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, భద్రాచలం ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ తో కలిసి శుక్రవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రూ.20 కోట్ల వ్యయ అంచనాలతో అన్ని సౌకర్యాలతో భవన నిర్మాణాలు చేపడు తున్నట్లు తెలిపారు. స్కూల్ బ్లాక్, డార్మిటరీ బ్లాక్, ప్రిన్సిపాల్ క్వార్టర్, కిచెన్ డైనింగ్




హాళ్ల నిర్మాణాలు ఇందులో ఉన్నాయన్నారు. అధికారులు రోజువారీ పనుల పర్య వేక్షణ చేయాలన్నారు. అగ్రిమెంట్ కాల వ్యవధిలోగా నిర్మాణాలు పూర్తయ్యేలా కార్యా చరణ చేయాలన్నారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ ప్రాంతీయ కోఆర్డినేటర్ డేవిడ్ రాజ్, ఇఇ తానాజీ, డిఇ మూర్తి, అధికారులు తదితరులు ఉన్నారు.

# ములకలపల్లిలో మహాత్మ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులని కఠినంగా శిక్షించాలి

**అశ్వారావుపేట అక్టోబరు 21( విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో పల్లె ప్రకృతి వనంలో ఏర్పాటు చేసినటువంటి జాతి పీత మహాత్మ గాంధీవిగ్రహాన్ని పాడుచేసి తలని వేరు చేసిన గుర్తు తెలియని దుండగులు,.. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడుతున్నా దుర్మార్గులను కఠినంగా శిక్షించి,



అందరి ముందు చెట్టుకి కట్టి ఉరితీయాలి,మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరాయ కాకుండా ప్రభుత్వం వ కఠిన చర్యలు తీసుకోవాలని. ఇలా జరగటం మన దేశానికే అవమానం అని,,ఇలాంటి దుస్థితి మరి ఎక్కడ జరగకుండా చూడాలని ప్రభుత్వం వారిని కోరుకుంటున్నట్లుగా మండల ఆర్యవైశ్యులు భారీ ర్యాలీగా వచ్చి మండల తాసిల్దార్ ఆఫీస్ మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చోటాబాబాని పరామర్శించిన టీడీపీ నాయకులు

**ఖమ్మం, అక్టోబర్ 21(విజయం న్యూస్):** ఖమ్మం నగరంలోని వైరా రోడ్‌లోని చేపల మార్కెట్‌ని మున్సిపాలిటీ అధికారులు అక్రమంగా కూల్చివేస్తుంటే అడ్డుపడిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చోటాబాబా మీద అక్రమ కేసు బనాయించటాన్ని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. చోటాబాబా స్వగృహంలో వారిని కలసి అండగా వుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి జీవన్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి తోటకూరి శివయ్య, రాష్ట్ర కార్యదర్శి చేతుల నాగేశ్వ రావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కర్నాటి సీతారాములు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కన్నేటి పృధ్వీ, నాయకులు పాలడుగు క్రిష్ణప్రసాద్ చావాకోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## 43వ డివిజన్‌లో సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి

**ఖమ్మం, అక్టోబర్21(విజయం న్యూస్):** ఖమ్మం నగరంలోని 43వ డివిజన్ నెహ్రూ నగర్ లోని పాత సిపిఐ కార్యాలయం సమీపంలో నూతనంగా చేపట్టనున్న సైడ్ డ్రైన్ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 43వ డివిజన్ కార్పోరేటర్ బి.జి క్లైమెంట్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ 43వ డివిజన్లో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. డివిజన్ లో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్న క్లైమెంట్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమవంతరావు, మాజీ కౌన్సిలర్ పిల్లి విజయ పాల్,



వినయ్ మరియు నాయకులు దండ పుల్లయ్య, సతీష్ రెడ్డి, ఎండి సమీఉద్దీన్, ఉప్పలమ్మ, పిడతల రామ్మూర్తి, కుక్కల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు .

### నిరుపేద గిరిజన విద్యార్థినికి అండగా

## పాలేరు ఎమ్మెల్యే కందాళ

**(కూసుమంచి,అక్టోబర్ 21(విజయం న్యూస్):** కూసుమంచి మండలం ఎర్రగడ్డతండ గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థినికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అండగా నిలిచారు.బానోతు నిఖిల ఆల్ ఇండియా జెఈఈ మెయిన్స్‌లో 1553వ ర్యాంక్ సాధించి పైచదువులు చదివించడానికి తన తల్లి



దండ్రులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆ గ్రామ సర్పంచ్ జర్పుల అనుసూర్య శ్రీనివాస్ కందాళను పీఏ శ్రీనివాస్ రెడ్డిని కలిసి పరిస్థితిని వివరించగా, ఆయన ఫోన్‌లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని సంప్రదించగా ఆయన వెంటనే పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి పరిస్థితిని వివరించారు. కాగా తక్షణమే స్పందించిన కందాళ ఉపేందర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోని వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస రెడ్డి ద్వారా తన చదువు పూర్తి అయ్యేంతవరకు ఖర్చు తానే భరిస్తానని హామి నిచ్చారు. దీంతో విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సర్పంచ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకుండా ఉంటే విజయం మీదే

- మనోధైర్యంతో, నమ్మకంతో ప్రయత్నించండి విజయం మీ సొంతం.
- ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డిస్టిక్ టాస్క్ పోర్స్ సిఐ కె. పోశెట్టి

**ఖమ్మం:** నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నందు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఎచీవర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ గ్రూపులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా వందల, వేయుల పోస్టులలో నాది ఒకటి అని ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకుండా మనోధైర్యంతో, నమ్మకంతో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం అని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డిస్టిక్ టాస్క్ పోర్స్ సిఐ కె. పోశెట్టి అన్నారు.

ఈ సందర్భంగా గ్లోబర్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ వరికూటిమోహన్ ,గత ఎనిమిది సంవత్సరాలుగా ఎంతోమంది తల్లిదండ్రులేని మరి అతి పేదలకు ఫ్రీగా ఎడ్యుకేషన్‌తో పాటు గ్రౌండ్ ఈవెంట్స్ నేర్పిస్తూమా గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఎంతోమంది ఎన్నో రకాలుగా సెటిల్ అయ్యార్నుఈ మధ్యకాలంలో పీ సెట్ స్టేట్ వైస్ లు జరిగిన పీఈసెట్లో



స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించడం జరిగింది కోచ్ త్రినాథ్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా గ్రౌండ్ వర్క్ చేస్తున్నామని, పేద పిల్లలకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ గ్రౌండ్ ఈవెంట్స్‌కి గ్రౌండ్ను అన్ని విధాలయాలుగా ఉపయోగించుకునేందుకు సహకరిస్తున్న డివైఎస్ఓకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దమ్మపేట వైన్ షాపులో దొంగతనం

- అయిదు లక్షల విలువైన మద్యం చోరి

**అశ్వారావుపేట అక్టోబర్ 21(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర వైన్స్‌లో గురువారం రాత్రి వేళలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం బాటిళ్ళ చోరీకి పాల్పడ్డారు. మద్యం దుకాణంలో చోరీ ఘటన గురు వారం రాత్రి దమ్మపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎక్కడ మద్యం దుకాణంలో చోరీ జరిగినా సరే తక్కువ రేటు గల మద్యం



బాటిల్స్ చోరీకి పాల్పడటం విశేషం. దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మద్యం దుకాణంలో సుమారు 5 లక్షల రూపాయలు విలువైన ఒఎబి క్వార్టర్లు చోరీ జరిగినట్లు షాప్ యాజమాన్యం తెలిపింది. ఇటీవల కాలంలో మద్యం ధరలు భారీగా పెరగడంతో దొంగలు మద్యం పై కన్నేశారు. అశ్వారావుపేట,దమ్మపేట మండల కేంద్రాలలో తరచూ మద్యం దుకాణాలను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న సంఘ టనలు కోకొల్లలుగా కన్పిస్తున్నాయి. అశ్వారావుపేట దమ్మపేట మండ లలో తరచూ చోరీ ఘటనలో పునరావృతం అవుతున్నప్పటికీ పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ షట్టర్లు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్నారు పోలీసులకు





తమ గోడు మొర పెట్టుకున్నప్పటికీ చర్యలు మాత్రం శూన్యమని మద్యం షాపు యజమానులు వాపోతున్నారు. పోలీసులు సకాలంలో స్పందించి చోరీలకు పాల్పడిన వారిని అరెస్టు చేసి తమ షాపులకు రక్షణ కల్పించాలని మద్యం షాపు యజమానులు కోరుకుంటున్నారు. మద్యం షాప్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మద్యం షాపు యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా చేసేందుకే

# కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం

- రూరల్ ఏసీపీ బస్వారెడ్డి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 21(విజయం న్యూస్):** స్థానిక ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా మేమున్నామని భరోసా కల్పించడం కోసమే కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ భస్వారెడ్డి తెలిపారు. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధి లోని పిండిప్రోలు గ్రామంలో సాయంత్రం స్థానిక పోలీసుల ఆద్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు గుర్తింపు కార్డులను పరిశీలించారు. సరియైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహ నాలు గుర్తించారు. సందర్భంగా రూరల్ ఏసీపీ మాట్లాడుతూ... నేర రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యాకాలపాలకు అడ్డుకట్ట వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, అయా ప్రాంతాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటు న్నారా అనే విషయం కూడా తెలుస్తుందని తెలిపారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణం వుండాలని సూచించారు. ముఖ్యంగా యువత అనవసరమైన గొడవలకు పోతే మీ భవిష్యత్ ప్రశ్నార్ధకం అవుతుందని గుర్తించాలని సూచించారు.



ఎలాంటి అత్యవసర సమయములో అయిన డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిచాలని సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు.ఈ రోజు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలకు సంబంధించిన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐలు సతీష్ ,ఎస్సైలు పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలి

- హెల్త్ సూపర్వైజర్ దుర్గమ్మ

**అశ్వరావుపేట అక్టోబర్ 21 ( విజయం న్యూస్):** ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు సీజన్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు అవసరమని హెల్త్ సూపర్వైజర్ దుర్గమ్మ అన్నారు. గుమ్మడవల్లి పీహెచ్ సి ఆధ్వర్యంలో మండలంలోని రామన్నగూడెం పంచాయతీ నందు శుక్రవారం నాడు విహెచ్ ఎన్ సి సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ తదితర వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే దోమల కుట్టకుండా చూసుకోవాలని, రక్షణ కొరకు దోమతెరలను విరివిగా ఉపయోగించుకోవాల న్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. వాంతులు విరోచనాలు కామెర్లు సోకినట్లు కనిపిస్తే డాక్టర్ల సలహాల మేరకు వైద్యం చేయించుకోవాలని తెలిపారు. దగ్గు, జలుబు,కఫం వంటి లక్షణాలు రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడివల్లి హెల్త్ సిబ్బంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు: సి ఐ



**అశ్వాపురం, అక్టోబర్ 21,(విజయం న్యూస్):** తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ శుక్రవారం ఎస్ఐ, కానిస్టేబుల్ విడుదల చేసింది. అశ్వాపురం మండలంలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సిఐ సిహెచ్ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తీర్ణత ఆయన అభ్యర్థులకు ఎటువంటి సలహాలు, సూచనలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# కూసుమంచిలో మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి: పి.వై.ఎల్.

**కూసుమంచి, అక్టోబర్ 21(విజయం న్యూస్):** ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుసుమంచిలో సర్వే చేసిన ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ బృందం అనంతరం హాస్పిటల్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్రెపాటి రమేష్, కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూసుమంచి మండల ప్రాంత ప్రజానీకానికి 49 గ్రామపంచాయతీలుగా ఏర్పడిన సందర్భంలో మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




అవసరం ఉన్నదని తక్షణమే మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇక్కడ ఒక డాక్టర్ను అదనంగా నియమించాలని రెండు ఏఎన్ఎం పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని తక్షణమే వాటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు చాపల కృష్ణ, పేరాల శ్రీకాంత్, దారుమల్ల శంకర్, గొర్రెపాటి కృష్ణమోహన్, చాపల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే జానపదం మా ప్రాణపదం...

**(ఖమ్మం -విజయం న్యూస్):** ఖమ్మం నగరంలో భక్తరామదాసు కళా క్షేత్రంలో శనివారం సాయంకాలం 6 గంటలకు బండి కమలమ్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జానపదం మా ప్రాణపదం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణ కార్




డ్రైవింగ్ స్కూల్ అధినేత పాలకుర్తి కృష్ణ, గౌరవ సలహాదారులు ముత్తమాల ప్రసాద్, ప్రముఖ కమెడియన్ యాంకర్ మొగిలి గుణకర్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జానపద కళలను కళాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో రేలారే రేలా ఫేం ప్రముఖ జానపద గాయకులు శివ నాగులు బృందం చే జానపద గీతాలు సందడి ఉంటుందన్నారు. స్థానిక ప్రముఖ జానపద గాయకుల గీతాలతో పాటుగా ప్రముఖ జానపద నృత్య కళాకారుడు బండి అంజిబాబు బృందం జానపద నృత్యాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆవుల అశోక్ కుమార్, ముఖ్యఅతిథిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, విశిష్ట అతిథులుగా రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, భాషా సాంస్కృతిక శాఖ ఏవో డాక్టర్ పెద్దపల్లి విజయ్ కుమార్, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కావ్య యలమూడి, డాక్టర్ గట్టినేని సురేష్, డాక్టర్ గుదిబండ కిరణ్ కుమార్ , ఖమ్మం ట్రాఫిక్ సిఐ ఎన్ అంజలి, స్ప్రింగ్ లీఫ్ ప్రిన్సిపాల్ మల్లం ప్రీతి, ప్రముఖ రంగస్థలం సినీ నటులు మహమ్మద్ జమా, రచయిత కవి కోమాకుల సీతారాములు, ప్రముఖ రచయిత కవి రౌతు రవి, సీనియర్ జర్నలిస్ట్ నామా పురుషోత్తం, ఆహ్వాన కమిటీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బండి వీరభద్రరావు లతో కొంతమంది ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. కావున అత్యధిక సంఖ్యలో కళాపోషకులు, కళాభిమానులు, ప్రేక్షక దేవుళ్ళు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు నాగసాయి, రామారావు, కావేరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీలత పుసులూరి యాంకర్గా వ్యవహరించనున్నారు .

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం...

- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు అక్టోబర్ 21(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని కూనవరం గ్రామపంచాయతీలోని వైఎస్ఆర్ నగర్ లో 10 లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో నిర్మించనున్న



సిసి రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & పినపాక శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం నాడు ప్రారంభించడం జరిగిందన్నారు..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ...గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామ గ్రామాన వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అన్నారు, గత ప్రభుత్వాలు అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన అన్నారు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పనిచేస్తుంది అని అన్నారు, గ్రామాలలో డంపింగ్ యార్డ్స్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు, అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు అభివృద్ధి చేయడం కేవలం మన



తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నాయని అవి జీర్ణించుకోలేక బిజెపి ప్రభుత్వం తెలంగాణపై చిన్న చూపు చూస్తుందని ఆయన అన్నారు, ప్రజా సంక్షేమ గ్రామాల అభివృద్ధి ధ్యేయమే తన లక్ష్యమని అన్నారు, ప్రజా అవసరాలకు అనుగుణంగా తీర్చిన ఏకైక ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమన్నారు, రాబోయే రోజులలో మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాలలో ప్రగతి పదంలో తీసుకువెళ్లేందుకు శ్రమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ కారం విజయ కుమారి జడ్పిటిసి. పోశం నరసింహారావు, కూనవరం సర్పంచ్ ఎన్నిక ప్రసాద్, రమాదేవి పంచాయతీరాజ్ ఏఈ రామారావు, పోడుతూరి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వేలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు అక్టోబర్ 21, (విజయం న్యూస్):** శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా పోడు భూముల సర్వే నిర్వహిస్తుంది, అందులో భాగంగా గ్రామంలో పోడు సాగుదారుల సర్వేలో పాల్గొని రైతులతో మాట్లాడిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ...పోడు రైతులకు హక్కు పత్రాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని , పోడు రైతులకు న్యాయం చేసేందుకు సీఎం కేసీఆర్ పోడు సర్వే చేపట్టారని అన్నారు, అడవులపై ఆధారపడి జీవించే వారి మనుగడకు సహకరించాలని పోడు సాగు చేసుకునే రైతులందరికీ అక్కుపత్రాలు ఇవ్వాలని నిర్ణయించి అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు, భూమి ఆధారంగా బ్రతుకు తున్న వారిని గుర్తించి పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు, రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు సైతం అందుతున్నాయి అన్నారు, అత్యంత విలువైన బంజారాహిల్స్ లో బంజారా ఆదివాసి భవనాల నిర్మించిన నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు, దళిత బందు మాదిరిగా పేద గిరిజనుల కోసం సీఎం కేసీఆర్ గిరిజన బంధు ప్రకటించడం



ఎంతో సంతోషకరమన్నారు సీఎం కేసీఆర్ ప్రకటనలతో సహకారమైంది పథకం గిరిజన జీవితాలలో వెలుగులు నింపుతుంది అన్నారు, కెసిఆర్ కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నారన్నారు, పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తున్నారు, ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు కలుగుతున్నాయి అన్నారు గిరిజనుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ అందరు మనసు గెలుచుకుంటున్నారు అన్నారు, ఎస్టీలకు గురుకులాలు ఏర్పాటుతోపాటు మిషన్ భగీరథ ద్వారా మారుమూల గ్రామాలకు సైతం త్రాగునీరు అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు, కుసవరం సర్పంచ్ ఎనిక ప్రసాద్,ఉప్పుతల రామారావు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, అక్టోబర్ 21(విజయం న్యూస్):** సారపాకలోని ఐ.టి.సి ఎంప్లాయి మేకల సతిష్ నివాసానికి వెళ్లి చిన్నారి మేకల సంహితఅక్షిత ని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ ,పినపాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ చల్లకోటి పూర్ణచంద్రరావు, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్మి చైతన్యరెడ్డి, మిట్టకంటి సురేంద్ర రెడ్డి,సారపాక టౌన్ ఉప అధ్యక్షుడు చట్టు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులుగా బచ్చు వెంకటరమణ

**అశ్వాపురం అక్టోబర్ 21 (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా బచ్చు వెంకటరమణాను నియమించిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ




శాసనసభ్యులు, టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పోదెం వీరయ్య. ఈ సందర్భంగా అశ్వాపురం మండలం కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు బచ్చు రమణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొడెం వీరయ్య, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. మరియు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్యఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ. ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ నరసింహారావు, నాయకులు తూము రాఘవులు, గుర్రం చెన్నయ్య, పద్దం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిగా రాసాల రమేష్

**అశ్వాపురం, అక్టోబర్ 21,(విజయం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆదేశాల మేరకు అశ్వాపురం మండల బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన రాసాల రమేష్ ను నియమిస్తున్నట్లు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రాసాల రమేష్ మాట్లాడుతూ నా శక్తి మేరకు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తానన తెలిపారు.



# అనునిత్యం ప్రజల కోరకు...

**బూర్గంపహాడ్, అక్టోబర్ 21(విజయం న్యూస్):** అను నిత్యం ప్రజల కోరకు కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానూసారము శుక్రవారం బూర్గంపాడు మండలం జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో అను నిత్యం ప్రజల కోరకు కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి సారపాక పంచాయతీ పరిధిలో గాంధీనగర్ లోని విజయనగర%శీ% కాలనీ,పలు కాలనిలలో, పర్యటించి రోడ్లు సమస్య త్రాగు నీటి సమస్య, డ్రైనేజి సమస్యలు,కరెంట్ స్తంభాల గురించి స్తానిక ప్రజలను అడిగి తెలుసు కొని సమస్యల పరిష్కారం దిశగా స్థానిక ఈఓ తో మాట్లాడి పనులను పూర్తి చేయాలని చెప్పాటం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత,సొసైటీ చైర్మన్ బిక్క సాని శ్రీను, మండల ప్రెసిడెంట్ రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల మహిళా అధ్యక్షురాలు లలిత ,సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి,ప్రధాన కార్యదర్శి ఏసోబు,పినపాక నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మీ చైతన్య రెడ్డి,సారపాక టౌన్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి గుల్ మహమ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను,యూత్ ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, కరి కోటేశ్వరరావు,కరి



నాగ, చుక్కపల్లి బాలాజీ ,మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, బిట్ర సాయి బాబా,కౌలూరి వీరయ్య,సూది పాక ఈశ్వరరావు,పంగి సురేష్, అరుణ్ ప్రసాద్,మణికంఠ, భూక్య కృష్ణ, ధారా నరసింహారావు, లక్ష్మణ్, రాయల నరేంద్ర, మిల్లర్ సురేష్ ,నాగ్ రవి,జినుగు దాసు,గొడ్ల రాజు,రంజిత్, సుబ్బారావు,కోట ప్రభాకర్, కోట దుర్గ, బుక్య సురేష్, బర్ల అనిల్ స్థానిక ఈఓ,పార్టీ నాయకులు. కార్య కర్తలు. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బినామీ పేర్లతో ఉన్న మద్యం షాపుల ఆగడాలు అరికట్టండి

- **విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్ట్ షాపులపై చర్యలు చెపట్టండి**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 21(విజయం న్యూస్):** బినామీ పేర్లతో ఉన్న మద్యం షాపుల పై బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ (ఎక్సైజ్)సీఐ రహిమున్నీషాబేగం కి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ విద్యార్థి యువజన సంకల్పన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ విద్యార్థి యువజన సంకల్పన సమితి అధ్యక్షులు గుమ్మడి రాజు మాట్లాడుతూ భద్రాచలం పట్టణం కేంద్రంగా గిరిజనల పేర్లతో ఏర్పాటు అయిన మద్యం షాపులను కొంతమంది బినామిలు తీసుకొని మద్యాన్ని వాళ్ళకు అనుకూలమైన ధరలగా మార్చుకొని మద్యం ప్రియులకు అధిక ధరలకు



అమ్ముకుంటు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు మరో పక్క ప్రధాన రహ దారులు వెంట, కాలనీలల్లో విద్యాలయాలు, దేవాలయాలు ఉన్న సమీపాల్లో విపరీతమైన బెల్ట్ షాపులను ఏర్పాటు చేసేసి మధ్యరాత్రుల వరకు మద్యాన్ని అమ్ముతూ స్థానికులను విద్యార్థులను ఇబ్బందులు పెట్టడం జరుగుతుంది జూనియర్ కలశాల డిగ్రీ కలశాల సమీపంలో ఉన్న బెల్ట్ షాపులు అయితే హద్దు అదుపు లేకుండా విచ్చలవిడి తనంగా మద్యాన్ని అమ్మేస్తూ సాయంత్రం వేలలో కలశాలలు వదిలే సమయానికి బెల్ట్ షాపుల్లో మద్యం త్రాగే ఆకతాయిల ఆగడాలు ఆపే వారే లేరని అన్నారు ప్రొహిబిషన్ (ఎక్సైజ్) అధికారులు తక్షణమే స్పందించి బినామీ పేర్లతో ఉన్న మద్యం షాపులపై, బెల్ట్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్య క్రమంలో రమేష్, శిరీష, రవి,శివ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష విలువైన ఎల్వోసీ చెక్కు అందజేత

- **జిల్లాలో 55 మందికి కోటి విలువైన ఎల్వోసీలు అందజేత**

**ఖమ్మం, అక్టోబర్ 21(విజయం న్యూస్):** బీఆర్ఎస్ (టీఆర్ఎస్) లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆపదలో ఉన్న అభాగ్యులను, పేద, బడుగు, బలహీన వర్గాలను ఆపద్బాంధవుడిలా అక్కున చేర్చుకుని, భరోసా కల్పిస్తున్నారని ఎంపీ క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జ్ కనకమేడల సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన పి. రాంబాబుకు లక్ష్మ రూపాయల విలువైన ఎల్వోసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి దాదాపు 55 మంది లబ్ధిదారులకు కోటి రూపాయలు విలువైన ఎల్వోసీలు అందజేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి, వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటున్న వారికి ఎంపీ నామ ప్రత్యేకించి, చొరవ తీసుకుని, సీఎం కేసీఆర్‌తో మాట్లాడి, ఎల్వోసీలు మంజూరు చేయించడం జరిగిం



దని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్ద ఎత్తున పేదలను ఆదుకుంటున్న సంగతి విదితమేనని అన్నారు. ప్రతి వారం క్యాంప్ ఆఫీస్ లో పెద్ద ఎత్తున చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వందలాది మందికి చెక్కులు అందజేస్తున్నామని కనకమేడల స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తిప్పన అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**అశ్వాపురం, అక్టోబర్ 21, (విజయం న్యూస్):** అశ్వాపురం మండలం లోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో విలేజ్ హెల్త్ శానిటేషన్ కమిటీ సమావేశంని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కోడి కృష్ణవేణి పాల్గొన్నారు. అనంతరం ఆమె గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాల్సిన సూచనలు, ఎక్సర్సైజ్, తీసుకోవాల్సిన పోషక ఆహారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ బిందు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు గ్రామ మహిళలు తదితరులు పాలొన్నారు.

